ప్రజల మాట ప్రగతి బాట

చెన్నూర్ నియోజకవర్గం

# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

- ప్రభుత్వ విప్ బాల్క సుమన్
- సంపూర్ణ మద్దతు తెలిపిన వ్యాపారులు
- మారుతీనగర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన 70 కుటుంబాల ప్రజలు



ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు మద్దతు తెలుపుతున్న వ్యాపారులు



శంకర్‌ను పరామర్శిస్తున్న విప్ బాల్క సుమన్ , ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

మందమర్రి, నవంబర్ 1: బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుతోనే రాష్ట్ర, నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం సాధ్యమని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అన్నారు. మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు మారుతీనగర్ కాలనీలో బుధవారం 70 కుటుంబాల ప్రజలు బీఆర్‌ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి విప్ సుమన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రణాళిక ప్రకారం ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి చేయడంతో పాటు సంక్షేమ పథకాలను అమలు చేయడం ఉద్యమకారులు పాలకులుగా ఉంటేనే సాధ్యమవుతుందని అన్నారు. బిడ్డ కన్నతల్లి వద్ద ఉంటే ఎంత భద్రంగా ఉంటుందో తెలంగాణ కూడా ఉద్యమ నాయకుల చేతిలో ఉంటేనే భద్రంగా ఉంటుందని ఆయన చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్న వారందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీని అధికారంలోకి తీసుకు వచ్చేందుకు కృషి చేయాలని ఆయన నాయకులను, కార్యకర్తలను కోరారు. ఐదేండ్లలో వేలాది కోట్ల రూపాయల నిధులను తీసుకు వచ్చి నియోజక వర్గంతో పాటు మందమర్రి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్లు తెలిపారు. గత పాలకులు నియోజక వర్గాన్ని ఏనాడు పట్టించుకోలేదన్నారు. ఈ ఎన్నికల్లో తనను మళ్లీ ప్రజలు ఆశీర్వదించినట్లయితే మరింత అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ఈ ప్రాంతం ప్రజల మద్దతులో పదవులు అనుభవించిన వారు మళ్లీ డబ్బు సంచులతో మరోసారి మోసం చేసేందుకు వస్తున్నారని, వారి మాయమాటలు నమ్మి మోసపోరాదని ఓటుతో వారికి తగిన గుణపాఠం నేర్పాలని ఆయన ప్రజలకు పిలుపు నిచ్చారు.

**పాతబస్టాండ్ వ్యాపారుల సంపూర్ణ మద్దతు**

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని పాతబస్టాండ్ ఏరియా వాణిజ్య వర్తక వ్యాపారులు బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలిపారు. మంగళవారం రాత్రి ఇక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌ను కలిసిన వ్యాపారులు తాము బీఆర్‌ఎస్‌కు మద్దతుగా ఉంటామన్నారు. పాత బస్టాండ్ ఏరియాలో నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో చంద్రాపూర్ నుంచి మంచిర్యాల ఎక్కడా లేని విధంగా ఫిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ వంతెనను సాధించి సుమారు 250 మంది వ్యాపారుల నివాస గృహాలు, వ్యాపార సముదాయాలను కాపాడిన విప్ సుమన్‌కు వారు పుష్ప గుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. నేషనల్ హైవే అధికారులతో మాట్లాడి ఒక దశలో వారితో పోరాటం చేసి పిల్లర్లతో కూడిన ఫ్లైఓవర్ వంతెన నిర్మాణంతో పాటు రోడ్డు వెడల్పును తగ్గించి నష్టాన్ని నివారణకు కృషి చేసినట్లు వారు తెలిపారు.

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వ విప్ పరామర్శ**

మందమర్రి మున్సిపాలిటీలో బుధవారం బాధిత కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్ బాల్క సుమన్ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. స్థానిక ఒకటవ జోన్ కాలనీకి చెందిన టీబీజీకేఎస్ సీనియర్ నాయకుడు మద్దెల శంకర్ ఇటీవల ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతుండగా ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ బాధితుడి ఇంటకి వెళ్లి పరామర్శించి చికిత్స పొందుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. దీపక్‌నగర్ కాలనీకి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు నామని ముత్తయ్య కొడలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. ప్రమాదం వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు.

**మందమరిలో విస్తృతంగా బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచారం**

మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం విస్తృత ప్రచారం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు రామన్ కాలనీ, అంగడిబజార్ ఏరియా, సీఎస్పీ రోడ్డు ఏరియా, 7, 8వ వార్డులలో బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు ర్యాలీలు తీశారు. 7న సీఎం సభను విజయవంతం చేయాలని కోరుతూ బొట్టుపెట్టి ప్రజలను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్, మహిళా విభాగం, యూత్, సోషల్ మీడియా వారియర్స్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటు వేయండి**

చెన్నూర్, నవంబర్ 1: ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మరో సారి బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్ కోరారు. చెన్నూర్ పట్టణంలోని 6వ వార్డులోని పద్మనగర్‌లో బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు. వార్డులో ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ ఇప్పటి వరకు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టోను పంపిణీ చేసి కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బాల్క సుమన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజొద్దీన్, కౌన్సిలర్లు తుమ్మ రమేశ్, దోమకొండ అనిల్, రేవెల్లి మహేశ్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుడు అరీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాకిరౌతు శంకర్, రుద్రబట్ల సంతోష్, మాజీ సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, బీఆర్‌ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, మేడ సురేశ్‌రెడ్డి, కొండపర్తి వెంకటరాజం, ఆరీఫ్, పెండ్యాల లక్ష్మణ్, వేముల మహేందర్, జడల మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

**బాల్క సుమన్ గెలుపుతోనే చెన్నూర్ అభివృద్ధి**

కోటపల్లి, నవంబర్ 1 : చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌ను మరోమారు గెలిపిస్తే ఎనలేని అభివృద్ధిని సాధించుకోవచ్చని ఎంపీపీ మంత్రి సురేఖ, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్ తెలిపారు. కోటపల్లి మండలం మల్లంపేటలో బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా బాల్క సుమన్‌ను గెలిపించాలని ఎంపీపీ మంత్రి సురేఖ, పీఏసీఎస్ చైర్మన్ పెద్దపోలు సాంబాగౌడ్, సర్పంచ్ అక్కల మధూకర్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. విప్ బాల్క సుమన్ చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం చేసిన కృషిని వివరించడంతో పాటు బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. అరవై ఏండ్లలో సాధ్యం కాని అభివృద్ధిని విప్ బాల్క సుమన్ తన ఐదేండ్ల పాలనలో చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఉండాలంటే ముఖ్యమంత్రిగా కేసీఆర్, చెన్నూర్ ఎమ్మెల్యేగా బాల్క సుమన్ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు మంత్రి రామయ్య, కొట్టె నారాయణ, అన్వర్, ఆకుదారి కల్పన, ఇందేరి మహేశ్, కుమ్మరి రాజేందర్, ఆకుదారి పున్నం, చందు, కామెర పవన్, గారె రమేశ్, బిక్కయ్య, జిల్లపల్లి ప్రభాకర్, శశి, తిరుపతి, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

**అక్కెపల్లి, శివలింగాపూర్‌లో..**

చెన్నూర్ రూరల్, నవంబర్ 1 : చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్‌ఎస్ అభ్యర్థి బాల్క సుమన్‌ను గెలిపించాలని మండంలలోని అక్కెపల్లి, శివలింగాపూర్ గ్రామంలో బీఆర్‌ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను కర పత్రాలను పంచడంతో పాటు చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధికి బాల్క సుమన్ చేసిన కృషిని వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని, బాల్క సుమన్‌ను ఎమ్మెల్యే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పెద్దింటి రాజన్న, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

- ప్రభుత్వ విప్ బాల్క సుమన్



బీఆర్‌ఎస్ నాయకులతో మాట్లాడుతున్న విప్ బాల్క సుమన్

మందమర్రి, నవంబర్ 1: ఈ నెల 7న చెన్నూర్ నియోజక వర్గ పర్యటనలో భాగంగా మందమర్రి పట్టణంలో సింగరేణి పాఠశాల ఆవరణలో నిర్వహించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ జాతీయ అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రగతి నివేదన సభ విజయవంతానికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మందమర్రి పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల నేపథ్యంలో సీఎం కేసీఆర్ ప్రగతి నివేదన సభ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంటుందని అన్నారు. బీఆర్‌ఎస్, టీబీజీకేఎస్ నాయకులతో పాటు అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీలో సీఎం కేసీఆర్ సభ గురించి విస్తృత ప్రచారం చేయాలని మహిళా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి ప్రజలను ఆహ్వానించాలని ఆయన సూచించారు. శాసన సభ ఎన్నికల్లో ఈ సారి కూడా బీఆర్‌ఎస్‌ను గెలిపించేందుకు తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. గడచిన ఐదేండ్ల కాలంలో నియోజక వర్గంతో పాటు మందమర్రి మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, అమలు చేయబోయే మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, మహిళా నాయకులు, సోషల్ మీడియా వారియర్స్ పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్య పరుస్తూ వాస్తవాలు తెలపాలి

- రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి

గర్మిళ్ల, నవంబరు 1: తెలంగాణాలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులకు రామగుండం పోలీస్ కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్‌లో బుధవారం రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆధ్వర్యంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సరైన సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కెకన్, ఏసీపీలు తిరపతి రెడ్డి, సదయ్యా, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగతులు

చెన్నూర్, నవంబర్ 1: ఎన్నికల్లో తమ విధులను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు అన్నారు. చెన్నూర్‌లో పీవోలు, వోపీవోలకు నిర్వహించిన శిక్షణ తరగతులు బుధవారంతో ముగిశాయి. ట్రైనర్స్ గుండేటి యోగేశ్వర్, దత్తమూర్తి, శ్రీనివాస్, కే శ్రీమూర్తి, ఎం దత్తకుమార్, షారీక్, కృష్ణమూర్తి, సురేందర్, లక్ష్మీనారాయణ శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు మల్లికార్జున్, విశ్వంబర్, చంద్రశేఖర్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## ధర్మాన్ని పరిరక్షించాలి

చెన్నూర్ టౌన్, నవంబర్ 1 : ధర్మాన్ని పరిరక్షించాలని అఖిల భారత హనుమాన్ దీక్షా సేవాసమితి వ్యవస్థాపకులు, పీఠాధిపతులు దుర్గాప్రసాద్ స్వామీజీ సూచించారు. కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞాన్ని జయప్రదం చేయాలని బుధవారం ఆయన కోరారు. చెన్నూర్ పట్టణంలోని ప్రతాపమారుతి మందిరం వద్ద కోటి హనుమాన్ చాలీసా పారాయణ మహాయజ్ఞం ప్రచార రథానికి భక్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పూజలు చేశారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

భీమారం, నవంబర్ 1 : మండల కేంద్రంలోని బుధవారం గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ జాగృతి దివాస్ సందర్భంగా సైబర్ నేరాలపై ఎస్‌ఐ రాజావర్ధన్ అవగాహన కల్పించారు. మండలంలోని పోతన్‌పల్లి గ్రామంలో గ్రామస్తులతో ఎస్‌ఐ రాజావర్ధన్ సమావేశం నిర్వహించారు. ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు.

**ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలి**

జైపూర్, నవంబర్ 1: మండలంలోని పౌనూర్ గ్రామంలో మంగళవారం రాత్రి ప్రజాప్రతినిధులు, ప్రజలకు ఎన్నికల నిబంధనలపై ఎస్‌ఐ ఉపేందర్ రావు అవగాహన కల్పించారు.



కోటపల్లి : మల్లంపేట ప్రచారం చేస్తున్న ఎంపీపీ మంత్రి సురేఖ, పీఏసీఎస్ చైర్మన్, నాయకులు



మందమర్రి : రామన్ కాలనీలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చెన్నూర్ : ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



చెన్నూర్‌రూరల్ : అక్కెపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు